
# నవ వసంతం

డాక్టర్ గుమ్మనూరు రమేష్ బాబు



గతాన్ని నెమరువేయని మనిషంటూ ఎవరూ ఉండరు.

ఆ అనుభూతిలో మధుర క్షణాల్ని హారతి కర్పూరంలా కరిగించుకోని మనసూ ఉండదు.


బ్రతుకు వీణలోని స్మృతుల తీగెలను మీటుతూ పోవాలే కాని ఎన్ని అనురాగాల శ్రుతులు వినిపిస్తాయో!

అపశ్రుతులూ ఎదురవుతాయి. గాయాలూ రేగుతాయి. కాని అనంతకాల ప్రవాహంలో బాధలెప్పుడూ కొట్టుకుపోతాయి. తియ్యటి జ్ఞాపకాలు మాత్రమే నిలిచిపోతాయి.

కష్టాన్ని మరచిపోవడం ఒక వరం. కష్టకాలంలోని అనుభవాన్ని గుర్తుపెట్టుకుని జాగ్రత్తగా మసలుకోవడం మాత్రం చాలా ముఖ్యం.

కాని కొన్ని వియోగాలు ఆజన్మాంతం దు!ఖాన్ని కలిగిస్తాయి. దిగమింగుకుంటూ పోవడమే తప్ప చేయగలిగింది లేదు.,

మనసును గత కాలంలోకి మళ్లించి మధురానుభూతులను, ప్రేమానుభవాలను తనివితీరా దర్శించి, పులకరించిపోవడంలో ఉన్న సుఖం అనుభవించేవారికే తెలుస్తుంది.



ఈ సుఖానికి నేను అలవాటు పడ్డాను. ఒకటి, రెండేళ్ళుగా కాదు - పాతికేళ్ళుగా ఇదే సుఖ లాలన. అరవై అయిదు వసంతాలు గడిచాయి. నలభై వసంతాలు నాతో నిండు వసంతాలు పంచుకున్న నా వసంత ఈ రోజు లేదు. వసంత లేని వసంతం రాధ లేని బృందావనమే నాకు. గత ఇరవై ఐదేళ్ళుగా నే ననుభవిస్తున్న ఏకాంత క్షోభ, మానసిక సంఘర్షణ, ఆత్మ ఘోష, అంతరాంతరాలలోని వేదన ఎవరికీ అర్థం కాదు.

ఏమిటో సైన్సు గురించి అందరూ గొప్పగా చెబుతారు. 'ఏథీ, గిథీ నాన్సెన్స్' అంటారు. 'చంద్ర మండలం మీదికి వెళ్ళొచ్చాం. భూచక్రాన్ని గిరగిరా తిప్పేస్తాం' అంటారు.

నాకు అంత పెద్ద వేవీ చేయనక్కరలేదు.

నాకు ఒక్కసారి ... ఒక్కసారంటే ఒక్కసారే ... నా వసంతను చూడాలని ఉంది. సైంటిస్టులు నా వసంతను నాకు చూపెట్టగలరా?

నో! చూపెట్టలేరు!

మొట్టమొదటిసారిగా నాకు బాగా దగ్గరగా వచ్చి నా నొసటి మీద వసంత ముద్దుపెట్టినప్పుడు నే ననుభవించిన తాదాత్మ్యానంద స్థాయిని, అతీత సుఖ లాలనని ఏ సైన్సు లెక్కవేసి చెబుతుంది? గిరి గీచి చెప్పగలుగుతుంది?

అంతా హార్మోన్‌ల ప్రభావము, మానసిక ప్రభావము అంటే విని నమ్ముతారా? నరాల అనుకంపనలు, వేడి సెగలు కక్కే రక్తపు పొంగులు ఇలాంటి అనుభూతుల్ని అందించగలుగుతాయా?

ఈ ప్రకృతిలో నాకు తెలిసీ కొన్నింటికి వివరణలు లేవు. అసలు ఇవ్వవలసిన అవసరమే లేదు. చంటిపాపను కంటి పాపలా చూచుకుంటూ ఆ పాప తన చనుబాలు తాగేటప్పుడు పరవశత్వంతో తన్మయం చెందే తల్లి సుఖాన్ని ఏ సైన్సు లెక్కవేసి చెప్పగలదు?

ప్రాణంలో ప్రాణంలా కలసిపోయి శృంగార రసానంద సాగరంలో మమైక్యం చెందినప్పుడు స్త్రీ పురుషులు అనుభవించే అనంతానంత సుఖాన్ని ఆ సుఖపు తారాస్థాయిని ఎవరు లెక్కగట్టగలరు?

ఇవన్నీ సైన్సుకు అందుతాయా?

ఇలాంటివి ఎన్ని ఉన్నాయో అసలు సైన్సుకు తెలుస్తుందా?

- ఇదే మాట వసంతతో అంటే నవ్వేసేది.

"అర్థం కాని దాని గురించి ఆరాటపడటం ఎందుకు? ఈ ఆరాటంలో పొందవలసినంత థ్రిల్‌ని మనం పొందలేము. ఈ లోకాల్నే మరచిపోయే సుఖ స్థాయి నిజంగా మనం అందుకోగలిగితే సైన్సు, లాజిక్కు అడ్డం వస్తాయా? జస్ట్ ఎంజాయ్ నేచర్ అండ్ ఒబే నేచర్. నాకు తెలిసిన ధర్మం ఇంతే!" అంటూ నవ్వుతూనే చెప్పేది.

ఈ మాటల వెనుక ఎంత గొప్ప అర్థం ఉంది! పరమావధూతలకు సైతం అందని వేదాంత సారముంది. వివరణల కోసం, విశ్లేషణల కోసం తల బద్దలుకొట్టుకుని ఆనందానికి దూరమవుతున్నాము. ఆనందం అంటే కేవలం ఇంద్రియానందం అనే ఎందు కనుకోవాలి? శృంగార ప్రక్రియ కేవలం శారీరక సుఖం కోసం మాత్రమే కాదు కదా! మనస్సు కూడా ఒక



## ఆ రోజుల్లో...

"ఆ రోజుల్లో షూటింగ్‌కు ముందే నాటకాల్లోలాగా ఆనాటి సన్నివేశం రిహార్సల్ చేసి షూటింగ్‌కు వెళ్ళేవారు.

"అప్పుడు ఇన్ని లైట్స్ ఉండేవి కాదు. ఉన్న లైట్లతోనే సన్నివేశం బాగా తీయాలి. అందుచేత లైటింగ్ సెట్ చేసేప్పుడు నటీనటులు ఎక్కడివారు అక్కడే నిలబడి ఉండాలి.

" 'వందేమాతరం' షూటింగ్‌లో తాళి కట్టే దృశ్యంలో నేను తాళి కట్టడానికి వంగి ఉండాలి. లైటింగ్ సెట్ చేయడం కోసం నేను అరగంట సేపు అలాగే వంగి ఉన్నాను. తప్పదు మరి! రెమ్యునరేషన్‌లో తప్ప మిగతా అన్ని విషయాల్లో నిర్మాత మొదలు లైట్‌బాయ్ వరకూ అంతా ఒకటే! ఒకేరకం భోజనం, ఒకే దగ్గర కూర్చుని తినేవాళ్ళం!" అని చెప్పారు స్వర్గీయ నాగయ్య. ఆ తరంలో సూపర్ హీరోగా నటించిన నాగయ్య ఈ తరంలో తండ్రి పాత్రలు ఎన్నో ధరించారు.

సుధ

ఇంద్రియమే. ఇంద్రియ లాలన వేరు. ఇంద్రియ చాపల్యం వేరు. ఇంద్రియ ధర్మం వేరు. ఇంద్రియ ధర్మాన్ని పాటించడం చాలా అవసరం. జీవితంలో అది తప్పదు.

"నిజమేనంటావా?" అని మరింకేదో చెప్పబోతున్న నా పెదవులకు తన పెదవులతో గబుక్కున, చటుక్కుమని ఆనకట్ట వేసి నఖశిఖ పర్యంతం, ఆమూలాగ్రం స న్నావరించి నా అంతరాంతరాలలోకి ప్రసరించి, నాలోని అణువణువునా క్షణ క్షణం నిండిపోయిన వసంత ... అప్పటి ఆ సమ్మోహన రూప లావణ్యం ... పాదరసాన్ని స్ఫురింపజేసే ఆ యవ్వనోద్రేకం, పాలపొంగులా ఎగదన్నుకొచ్చిన మిసమిసల ఆ పసిడి పరువం ఇప్పటికీ నాకు సాక్షాత్కరిస్తూనే ఉన్నాయి.

కళ్ళు మూసినా, తెరచినా కనిపించే ఆ రూపంలో నా కెన్ని సుఖాలు దొరికాయి? ఈనాడు భౌతికంగా లేకపోయినా నాకు మాత్రమే కనిపించే ఆ రూపంలో ఇంకా ఇంకా ఎన్ని సుఖాలు దొరుకుతున్నాయి?

కళ్ళకు పొరలు అడ్డం పడి చూపు ఆనక దారి కనిపించడంలేదు కాని · నాలో నిండిపోయిన వసంత రూపానికి మాత్రం ఏమీ అడ్డు పడటంలేదు.

కాని నా చేతిలో ఉన్న వసంత ఫోటో మాత్రం సరిగా కనిపించడంలేదు. కళ్ళల్లో పువ్వులే కాదు, నీళ్ళు కూడా అడ్డం వస్తున్నాయి. వా టె లైఫ్ ఇటీజ్!

కాని మనసు కెమెరాలో నిలుచుండిపోయిన వసంత ప్రతిరూపం ఎంత మోహనంగా ఉంది! తదేకంగా చూస్తున్న కొద్దీ తమకం పెరిగేలా ఉంది.

పాల నురగలాంటి చీరతో, చేతిలో పాల గ్లాసుతో, ముఖం మీద పులుముకున్న పాల నవ్వుతో, పాల కడలిలోంచి నడచివచ్చిన లక్ష్మీ కళతో - మొదటి రాత్రి శోభనపు గదిలోకి, నా గుండె గదిలోకి అడుగు పెట్టింది వసంత.

ఆ కళ్ళలో ఏమి అయస్కాంతముందో?

ఆ ఎత్తు గుండెల లోగిళ్ళలో ఏ విద్యుదయస్కాంత ముందో? ఆ లేత ఎరుపు పెదాల సందు నుంచి సిరెండ తాలూకు తళుకులు కనిపిస్తున్నాయి.

బరువుగా వెలువడే వేడి ఊపిరిలో వాడి కోరిక బుస కొడుతోంది.

బిగి కౌగిలింతలో ఎంత మాధుర్యం!

గాఢమైన ఆ ముద్దులో ఎంత పారవశ్యం!

కళ్ళలోని ఆ కాంక్ష

గుండెల్లోని ఆ వాంఛ

పెన వేసుకునే వేళ ప్రేమంతా కామంలా పురివిప్పుకుంటుంది.

ఒక్కటిగా కలిసే వేళ కామమంతా నీరుకారి ప్రేమలా జారపడుతుంది.

వాస్తవానికి ప్రేమనూ, కామాన్నీ ఎలా తెలుసుకోవడం?

అవి రెండూ ఒకే నాణానికి ఉన్న బొమ్మా బొరుసూనా?

మళ్ళీ మాట్లాడబోతే పెదవులకు బంధనం.

ఆ చుంబనంలో అంబరాలు సైతం తలదాచుకోగలిగినంత అమర సుఖం!

ఉక్కిరిబిక్కిరి చేసే ఆ ఆలింగనంలో నాగ బంధం.

ఆ బంధంలో కలకాలం నిలచిపోయే రాగానుబంధాల సౌగంధ్యం.

ఆలు-మగల ప్రేమబంధం ఇదే!

ఆలుమగలు అనటం కన్నా స్త్రీ పురుషులంటే మరింతగా నప్పుతుందేమో!

శృంగారమంటే ఇదే నని నా అభిప్రాయం.

అనుబంధం అనేది ఇక్కడ నుంచే మొదలవుతుంది.

ప్రథమ సమాగమనానికి నిరీక్షణ ఎంతో అందాన్ని చేకూరుస్తుంది.

మధురోహల నడుమన మనసైన మగువ, మగవాని కలయిక ఈ యావత్తు సృష్టికే సరికొత్త శోభను కలిగిస్తుంది.

మొట్టమొదటి శృంగారానుభవం పరమాత్మని ప్రత్యక్ష స్మర్శకు దారితీస్తుంది. ఈ స్పర్శ కోసం క్షణ క్షణం తపించిపోయేలా ఆ శృంగారం అంగారంలా వేడి పుట్టిస్తూ పోతుంది. అనుబంధం భవబంధమై పెరగడం కోసమే బిడ్డలు పుడతారు. శృంగారం పరమావధి పరమ సుఖమే. మన ప్రతి రూపాలు మన కళ్లెదుట పచ్చగా తిరుగాడుతుంటే ఎంతటి సుఖాన్ని అనుభవిస్తాం మనము!

ఈ పరమ సత్యాన్ని గ్రహించాలి.



# ఆహ్లాదకర స్వేచ్ఛా ప్రియుడు ఆచార్య రజనీష్

**'సెక్సు' అనే మాట ప్రింటులో చూడటానికి తెలుగువాళ్లు భయపడ్డ రోజుల్లోనే చలం స్త్రీ స్వేచ్ఛను ప్రతిపాదిస్తూ సెక్సు గురించి స్త్రీ పురుషు లిద్దరూ శాస్త్రీయంగా, శృంగారపరంగా తెలుసుకోవాలని బోధించారు. ఆ శారీరక సెక్సు అవసరాన్ని ఆనందంగా ఉభయులూ ఆహ్లాదకరంగా, ఆత్మీయంగా అనుభవించవచ్చని ఎంతో వివరంగా, ఉల్లాసంగా వర్ణించి చెపుతూ చలం ఎంతో రాశారు. నేర్చుకోమని బ్రతిమాలి చెప్పారు.**

## తరచి చూస్తే

**1931**లో నేటి మధ్యప్రదేశ్‌లోని నాటి కచ్‌వాడలో జన్మించిన చంద్రమోహన్‌కు తన ఇరవై ఒకటో సంవత్సరంలో జ్ఞానోదయ మయింది. అప్పటినుండి సంచలన ఆచార్య రజనీష్‌గా, 1990లో మరణించేవరకు మానవుని బాధ్యతా యుత సంపూర్ణ స్వేచ్ఛకై శ్రమించి కృషి చేస్తూనే ఉన్నారు.

ఈ విశ్వ స్థితి రహస్యం ఏమిటి? అసలు జీవిత మేమిటి? ఈ ప్రపంచంలో విచారం దేనికి? కామం కైపు, మత్తు మందులు, పానీయాలతో కాకుండా ఆహ్లాదకర ఆనందం పొందడ మెలా? ప్రతి వ్యక్తి తనకు తాను స్వచ్ఛమైన ఆత్మ [ధ్యానం]తో తెలుసుకోవాలి.

జ్ఞానం, ధ్యానం, తంత్ర, ముద్రలు - కృష్ణ, బుద్ధ, క్రీస్తు, మహమ్మద్ - ఖలీల్ గిబ్రాన్, పైథాగరస్, సూఫీయిజం, జన్‌యిజం - ఉపనిషత్తులతో సహా ఎందరెందరివో, ఎన్నెన్నో ప్రవచనాలు, సిద్ధాంతాలు పరిశీలించి, పరిశోధించి తనదైన ఫలితాలను ప్రకటించిన ఆచార్యుడు రజనీష్.

తన్ను చేరిన ఆరాధకు లందరికీ ఎంతెంతో చెప్పిన ఆచార్య రజనీష్ పాఠకులందరికీ అర్థమయ్యే విధంగా వందకు పైగా పుస్తకాలు రాశారు. వాటిలో కొన్ని అయినా చదివి ఆయన్ని సరిగా అర్థం చేసుకోవాలి.

మనలోని ప్రతి జంట రజనీష్ చెప్పిన మన భారతీయ సనాతన ధర్మాలలో, శాస్త్రాలలో స్వచ్ఛంగా ఉన్న ఆహ్లాదకర దివ్య లైంగిక ఆనందం, ప్రయోజనం గురించి తప్పక తెలుసుకోవాలి.

"పురుషుడి వీర్యం స్త్రీలలోకి ప్రవేశించేటప్పుడు పురుషుడి నుండి బయలుదేరేవి 30 కోట్ల వీర్యకణాలు! వాటి ధ్యేయం స్త్రీ అండాన్ని కలవడం! గమనించండి - ఒకే ఒక అండం అటు, 30 కోట్ల వీర్య కణాలు ఇటు!

సెకనుకు 200 అంగుళాల వేగంతో బయలుదేరిన ఈ కణవీర్యులు ఈదుకుంటూ అండం దగ్గరకు వెళ్లేసరికి ఈ 30 కోట్లలోను, కేవలం 200 మాత్రమే మిగులుతా యట! వీటిలో కూడా చివరికి గమ్యం చేరేది ఏ ఒక్కటోనట! అసలు ఆ ఒక్కటీ కూడా గమ్యాని కివతలే హరీ మనవచ్చునట!

కాని ఇంతమందితో పోటీపడి చివరకు అలిసి సొలిసి తనలోకి చేరిన ఆ వీర్య కణానికి స్త్రీ అండమట, గ్లూకోజ్‌తో స్నానం చేయిస్తుందట! దాంతో ఆ కణానికి కొన్త బలం చేకూరుతుందట!

అంటే తల్లిగా, భార్యగా ఆడది మగాడికి చేసే సేవలకు ఇక్కడే ప్రతిరూపం ఉందన్నమాట! మాతృత్వం ఆ అండంలో పొదిగిన చల్లదనం! అది లేకపోతే మనలో ఎవరమూ ఉండేవారం కాదు కదా?"

**అ**యినా ఆంధ్రులు ఆయన్ని అపార్థం చేసుకుని ఎన్నో విధాల హింసించారు, ఇబ్బంది పెట్టారు. ఆనాడు అత్యధిక శాతం పాఠకులు దొంగచాటుగా చదివి మాత్రమే చలం రచనలతో ఆనందించేవారు. అల్పశాతం మాత్రం బహిరంగంగా చదివి ఆయన్ని మెచ్చుకునేవారు. ఇప్పుడు కూడా చలాన్ని గుట్టుగా, బహిరంగంగా చదివేవాళ్లు ఎందరెందరో! కాని పరస్పర ఆహ్లాదకరమైన ఆ సెక్సు అనుభవ ఆనందాన్ని ఆచరణలోకి తేవడానికి మనం ప్రయత్నించడం లేదు. అ దేదో వ్యభిచార వ్యవహారం అనుకుంటున్నాం.

కొంతమంది ఆ వృత్తి డాక్టర్లు, రచయితలు ప్రపంచమంతా స్త్రీ పురుష లింగ ప్రయోగ సంయోగాలపై జరుగుతున్న పరిశోధనల గురించి, వారి వారి అనుభవాల గురించి రాసిందే రాస్తున్నారు. ఎప్పుడో మన పూర్వీక కామశాస్త్రజ్ఞుడు వాత్స్యాయనుడు సర్వకాలీనంగా చెప్పిందే వాళ్లు మళ్లీ మళ్లీ చెప్తున్నారు. కామోద్రేకం కలిగించడానికి, ఆ కోరిక తీర్చుకోవడానికి, విజృంభించడానికి, త త్సంబంధిత వ్యాధుల గురించి వాళ్ల రాతలన్నీ సెక్సు సైన్సుగా ప్రచారం చేసుకుంటున్నారు. అందుకు వారి లాభాలను దృష్టిలో పెట్టుకుని పుస్తక ప్రచురణ సంస్థలు, పత్రికాధిపతులు ప్రోత్సహిస్తున్నారు.

**వేల** సంవత్సరాల నుండి ఎందరో గొప్ప గొప్ప మహాత్ములను, ప్రవక్తలను, వీరులను, విజ్ఞులను, జ్ఞానులను ప్రసాదించిన మన ప్రకృతి రమణీయ భూమిలోని భారతీయ సనాతన ధర్మాలను క్షుణ్ణంగా పరిశీలించి, లోతుగా అధ్యయనం చేసిన వ్యక్తి రజనీష్. కొత్త ప్రవచనాలను, వివరణలను చెప్పి ఆచరణ సాధ్యమైన సంఘానికి పునాదులు వేసిన గొప్ప మేధావి ఆచార్య రజనీష్. చలాన్ని తెలుగువాళ్లు తిరస్కరించినట్లే, దేశమంతా రజనీష్‌ని నిందించారు.

దానికి కారణం రజనీష్ పేరు వినగానే దిగంబర స్త్రీ పురుషులు, ఫ్రీ సెక్సు వగైరా కట్టు కథల మాయా ఊహా ప్రపంచం చాలామంది మనసుల్లో రూపం దాలుస్తుంది. ఎవరెవరో, ఏమేమో చూసినట్టు అనుభవించినట్టు చెప్పిన, రాసిన స్వకల్పిత గాథలు పత్రికల ద్వారా ప్రచారం కావడంతో మన దేశంలోనే కాదు, దేశ విదేశాల్లో కూడా ఆచార్య రజనీష్ ఎక్కువగా అపార్థం చేసుకోబడ్డారు.

---

మాంసపు ముద్ద మీద గద్దకుండే ఆరాటంలాంటిది కాకూడదు శృంగారం. బింకం, పొంకం శాశ్వతం కాదు కాని ఆ సమయంలో అనుభవించే శృంగార రసతృష్ణ మాత్రం శాశ్వతం! ఎప్పుడు తలచుకున్నా కళ్లల్లో నీళ్లు తిరిగి, గుండెలు తడి అయ్యే అనుభూతిని ప్రసాదించే ఆ మధురానుభవం నిత్య నూతనమైంది.

అంతే కాని ఎంతోమంది అనుకునేట్లు ఇదంతా మూణ్నాళ్ల ముచ్చట కాదు. ఎప్పుడూ ఎల్ల వేళలా కొనసాగే సహ[illegible] జీవన సారం. మురళీ మోహన [illegible]

"నీవు పెట్టిన ఈ ముద్దు
వెచ్చగ పుట్టిన తొలి పొద్దు
తొలి రాపిడి ఉరవడిలో ఏమి ఈ అలజడి!
చెలి గుండెల తాకిడిలో ఎక్కడి దీ వింత నందడి!
ఎదలో ఎవరో చేసే సవ్వడి!
ఎవరికి తెలియని చిత్ర రాగ సుడి!"

అని ఒక కవి అనడంలో ఎంతో ఔచిత్య ముంది.

నగ్నంగా కామకేళి సలుపుతున్నారని భావించే మామూలు నేత్రానికి అర్థం కాదు శృంగారమంటే ఏమిటో!

అంతర్నేత్రంతో పరిశీలిస్తే రెండు ఆత్మలు చిత్రంగా కలుసుకుని మూడో ఆత్మకు జన్మనిచ్చే సృష్టి కార్యం కనిపిస్తుంది. ఆ వెనుక ఉన్న ప్రకృతి తత్త్వం, లేదా పరమాత్ముని మహాత్మ్యం తెలిసివస్తుంది.

అందుకే 'కామ యాగము చేసే కలికి' అన్నాడు అన్నమయ్య.

సరస శృంగార మాధుర్య లహరిలోని నేపథ్యం కామమే. ఈ విషయాన్ని గమనించకపోతే మనదే తప్పు. శృంగార హోమంలో తల మునకలు కావడానికి హృదయం అగ్నిహోత్రం కావాలి. రాత్రీ పగలూ, వెలుగు చీకటీ లాగా కామము,

ఆయన ఆలోచన, ఆచరణ విధానాన్ని సరిగా అర్థం చేసుకోలేకపోయారు. నేటి ప్రవంచంలో అత్యున్నత పారిశ్రామిక, మత, శాస్త్రీయ, చైతన్య దేశంగా అభివృద్ధి చెందిన జపాన్‌లో స్త్రీ పురుషుల సామాన్య దిగంబర సహజ జన జీవనాన్ని గురించి తెలుసుకోవాలి. ఇతర దేశ ప్రజలు ఏ దిగంబర స్త్రీ పురుష దృశ్య దర్శనాన్నయినా స్వేచ్ఛా లైంగిక వాంఛ, వ్యభిచారంగానే ఊహిస్తున్నారు, అపోహపడుతున్నారు.

వారి ఉవదేశ, కార్యక్రమ ప్రధాన వ్యవస్థగా మన దేశంలో వెలుగొందిన పూనాలోని 'రజనీష్ థామ్'లోకి ప్రవేశం, అందులో నివాసం కొన్ని వరిమితులతో కొందరికే వీలు కావడంతో, జనం ఏమీ అతని గురించి తెలుసుకోలేకపోయారు. స్వార్థపూరిత కోరికలతో లోనికి వెళ్లి అందులో ఇమడలేక బయటికి వచ్చేసినవాళ్లు, అసలు అతన్ని గురించి ఏమీ తెలియకపోయినా, ఈర్ష్య అసూయలతో అపవాదులు వేసినవాళ్లు ఆచార్య రజనీష్‌ను భ్రష్టువట్టించారు. అలాగే మన దేశంలో అప్పటికీ యాభై పైగా ఉన్న రజనీష్ అధ్యయన కేంద్రాలు కూడా ప్రజల్లోకి వెళ్లి, నిజాయితీగా తగిన ప్రచారం చేయలేకపోవడంతో గొప్ప మేధావి, ఆశయ, ఆచరణవాదిని ప్రజలు ఆదరించలేకపోయారు.

**తెలివి** తమ సొత్తు అనీ, తామే జ్ఞాన, శాస్త్ర ప్రచారకులమనీ, తమనుంచే నూతన ఆలోచన, ఆచరణలు రావాలనే అహంభావ వశ్చిమ దేశ మత ప్రచారకులు, మేధావులు, ప్రభుత్వాలు ఆచార్య రజనీష్‌పై కత్తికట్టాయి. లక్షలాది నంవత్సరాల జ్ఞానం, నంస్కృతి, నంస్కార నంవన్న నంప్రదాయాల్లోంచి ప్రగతి వథంలో నడుస్తున్న భారతదేశం నుండి వచ్చిన ఓ ఆచార్యుడు చేసే ప్రేమ, సెక్సులోని విభ్రాంతి కలిగించే గొప్పతనాన్ని గురించిన ప్రబోధాలు వశ్చిమ దేశీయులకు మించిన ప్రవచనాలు కాగలిగాయి. జంతువులను, రాళ్లను దేవుళ్లుగా పూజించే సెక్సును గుట్టుగా దాచుకునే దేశంలోంచి ఇంత మేధావి ఉద్భవించడమా, తమకు బోధించడ మేమిటని అసూయతో కక్ష కట్టి రజనీష్‌ను విదేశీయులు తరిమి తరిమి తోలారు.

తనపై, తన్ను ఆదరించిన, తన ఆశ్రయం పొందిన ఆ యా దేశీయులపై తమ కేంద్రాల ఆస్తులపై ఆ యా దేశీయులు చేస్తున్న దాడుల నుండి రక్షణ కవచంగా రజనీష్ ఏర్పరచుకున్న వకడ్బందీ సెక్యూరిటీ ఏర్పాట్లను వాళ్లు తమ చట్ట వ్యతిరేక చర్యలుగా చిత్రించి కేసులు పెట్టి హింసించారు. వీటికితోడు రజనీష్ అనుచర వర్గంలో నంపద, ఆదాయం, అధికార కైవసానికై అంతర్గత పోరాటం ప్రారంభం కావడంతో ఆచార్యుడు ప్రజల్లో అభాసుపాలు కావాల్సి వచ్చింది. ఆచార్యుడు బోధించిన ఎన్నో మానవోన్నత ప్రవచనాలలో సెక్సు గురించి చెప్పింది ఒక భాగం మాత్రమే. అయితే ఆ విషయాలు కుటిలులచేత అపార్థంగా ప్రచారమై రజనీష్‌ను ప్రజలకు దూరం చేశాయి.

ఆకాశాన్నంతటినీ ప్రభావితం చేసే ఉరుముల మెరుపుల ధ్వని, కాంతి వేగాన్ని మించీ, ప్రకృతిని నాశం చేయగల భౌతికమైన అణు ఇంధన శక్తికి మించి, స్త్రీ పురుష లైంగిక నంవర్కంతో స్రవించే రేతస్సులోని అతి స్వల్పాతి స్వల్ప రేణువు విత్తనంగా ఫలదీకరించడంపై గొప్ప ప్రయోజనాన్ని నిర్వచించిన మహా మేధావి ఆచార్య రజనీష్. స్వేచ్ఛామయ ఆహ్లాదకర స్త్రీ-పురుష శృంగార దివ్యైక్య ప్రేమానురాగ నంయోగంలోంచి ఫలదీకరించే అండం కృష్ణ, బుద్ధ, క్రీస్తులకు జన్మ నివ్వవచ్చును. నిరాశ, కోవం, కలతలు, బలవంతం, ఈర్ష్యతో, అనురాగరాహిత్యం, సామాజిక యాంత్రిక నంయోగాల్లోంచి నంభవించే జననం కంసుడో, హిట్లరో, మరో విధ్వంసకారో, నిరుపయోగుడో కావచ్చు ననేది రజనీష్ అభిప్రాయం.

అందుచే స్త్రీ పురుష నమోన్నత స్వేచ్ఛా నంయోగాన్ని మతవరంగా, శాస్త్రీయవరంగా కూడా ఓ దివ్యచర్యగా గుర్తించా లంటాడు ఆచార్య రజనీష్. అసలు మొత్తం మానవ ప్రవంచంలోని ఉన్నత, నీచ జనాభా పుట్టుకే ఈ సెక్సు చర్యవల్లే జరుగుతోందని తెలిసి కూడా, ఈ మహాశక్తి గురించి పూర్తిగా తెలుసుకోవడానికి మనం ఎందుకు భయవడుతున్నాం, సిద్ధం కావడంలేదు, సిగ్గువడుతున్నా మని తరచి తరచి ప్రశ్నించాడు. ఈ వివాదాస్పద ఆచార్యుడు బ్రహ్మచర్యం, కామం, ప్రేమ, నంయోగం గురించి నేటి సమాజంలో ఉన్న దురభిప్రాయాలు, అనుమానాలు, భయాలు పోగొట్టడానికి ఎంతెంతో ప్రయత్నించాడు.

అందరికీ అర్థమయ్యేట్టు, పిల్లలకు పిట్ట కథలు చెప్పినట్టుగా, పెద్దలకు శాస్త్రాలు బోధించినట్టుగా ఆచార్య రజనీష్ ఎన్నో ఉవన్యాసాలు చేశారు. నూటయాభైకి పైగా పుస్తకాలు రాశారు. వాటి వల్ల ఎందరెందరో ప్రవంచవ్యాప్తంగా ప్రభావితు లయ్యారు. గొప్ప ఆధ్యాత్మిక ప్రేమైక్య లైంగికానందాన్ని అనుభవించారు. రజనీష్ బోధనా స్వేచ్ఛాపూరిత స్త్రీ పురుష దివ్య నంయోగంతో ఫలదీకరించి జన్మించిన నంతతి భవిష్య ప్రవంచంలో ఎలా ప్రకాశిస్తారో వేచి చూడాల్సి ఉంది. ఆ జననాలకు కారకులైనవారు మనకు చెబితేగాని తెలియదేమో!

ఆచార్య రజనీష్ ప్రవచనాలను చదివి అర్థం చేసుకుని, ఫెమినిజం, హోమో సెక్సుయలిజం వగైరా వెర్రి తలలు వేస్తున్న ఉద్యమాలను, వశు కామంతో జరిగే పురుష, స్త్రీ బలాత్కార నంయోగాలను నమైక్య చైతన్య శక్తితో ఎదిరించాలి. వయస్సుతో నంబంధం లేకుండా ప్రేయసీ ప్రియుడు, భార్యా భర్త, స్త్రీ పురుషులు ప్రతి జంట స్వేచ్ఛానురాగ ఆహ్లాదకర దివ్య లైంగిక నంయోగాలతో నూతన మానవ నమాజం సృష్టించగలగాలి!

ఆచార్య రజనీష్‌ను ఇంకా బాగా, పూర్తిగా అర్థం చేసుకోవాలంటే పూనా వెళ్లి వారి శిష్యుల, అభిమానుల జీవనవిధానాన్ని గమనించాలి. ప్రవచనాలు చదవాలి. ధ్యాన నమావేశాల్లో పాల్గొనాలి.

వచ్చని తోటలు, సరస్సులు, జలపాతాలు, వక్షులతో ప్రకృతి రమణీయంగా ఉండే రజనీష్ ఆశ్రమాన్ని తప్పక దర్శించాలి. కొన్ని వరిమితులకు, వరీక్షలకు లోబడి ముందుగా అనుమతి తీసుకొని దగ్గరలోని బయట హోటల్సు, హాస్టల్సులో ఉండి ఎవరైనా వెళ్లి చూసి రావచ్చును.

డాలీ

## భగవాన్ రజనీష్



అమెరికా నుండి మన దేశం వచ్చేటప్పటికి వీరికి వన్నెండు వందల మంది శిష్యులు ఒరెగాన్ ఆశ్రమంలో ఉండిపోయారు.

వీరి పాత సెక్రటరీ పేరు లక్ష్మి.

వీరికి ఇష్టమైనది: బియాస్ నది ఒడ్డున మంచులో తెల్లవారుజామున ప్రశాంతంగా నడవటం!

జబల్‌పూర్‌లోని 'జీవన జాగృతి కేంద్రం' స్థాపించి, తత్వ శాస్త్రోవన్యాసాలు ఇవ్వటం ప్రారంభించింది రజనీష్‌గారే!

1985 నాటికే వీరు ఉవన్యాసాల్లో నైతేనేమి, దర్శన నమయాల్లో అయితేనేమి మొత్తం మాట్లాడిన మాటలు 45 మిలియన్లని తేల్చారు.

కె. చిన్నబాబు [సికింద్రాబాద్]

---

శృంగారమూనూ.

ఇలా ఎన్ని మాటలు మాట్లాడేవాళ్లం!

అంత వినేదే కాని ఎప్పుడూ తప్పు వట్టేది కాదు వసంత.

నడిమి టింట వడసాలలో పెద్ద ఊయల ఉండేది. దానిపై వడుకునే నేను మాట్లాడేవాడిని. వసంత దాన్ని ఊపుతూ ఉండేది.

అలాగ ఎన్ని రాత్రులు గడిచాయో - శరద్రాత్రులు, అమావాస్య నిశులు, శివరాత్రులు, ఉల్లాస నిషానిశులు - ఇలాగ ఎన్నో!

ఎండా, వానా, చలీ, గాలీ - అన్నింటినీ అనుభవించాము.

ఇప్పుడు వసంత వ్యక్తిగా లేదు. నా అభివ్యక్తిగా ఉంది.

ఉయ్యాల మీద వడుకోవాలని అనిపించడంలేదు. ఏదో వెలితి.

వడుకుంటే వసంత ఊయలను ఊపుతున్నట్లుంటుంది. ఏదో ఊరట.

ఇరవై అయిదేళ్ల గతం క్షణ కాలంలో దర్శన మిస్తుంది.

ఈ మనస్సెంత వేగంగా వరుగు తీస్తుంది!

ఈ శరీరపు ముడతలు, వార్ధక్యపు వెతలు మనస్సును మలినవరచలేవు.

శుక్లాలు అంతర్నేత్రానికి రావు.


ఎన్నేళ్లైనా. ఈ అనుభూతిలో బతకొచ్చు.

బతకాలనే ఇచ్ఛ కలగడానికి ఈ అనుభూతే కారణం!

ఈ అనుభూతికి వయస్సుతో, కాలంతో, మనుగడతో, వ్యక్తి ఉనికితో నంబంధం లేదు. శృంగారం ఒక గొప్ప అనుభూతి.

మనిషిని సజీవంగా నిలిపి ఉంచే మధురానుభూతి!

మొదటి సుఖాన్ని అందుకున్నప్పుడు నే నెంత నంపూర్ణ వరితృప్తుణ్నయ్యానో ఇప్పుడు కూడా ఆ అనుభూతిని స్పృశిస్తే చాలు, అంతగానే వరితృప్తుణ్నవుతున్నాను. పునః పునః నంతుష్టు



# మ్యూజిక్ థెరపీ

'శిశుర్వేత్తి పశుర్వేత్తి వేత్తి గాన రసం ఫణిః!' అన్నారు ఆర్యులు. అంటే సంగీతంలోని మాధుర్యాన్ని శిశువులు, పశువులు కూడా ఆస్వాదిస్తాయని నానుడి. సంగీతం అన్నది ఓ అద్భుతమైన కళ. సంగీతంలోని మాధుర్యాన్ని ఆస్వాదించడానికి భగవంతుడు మనకు ఇచ్చిన రెండు శ్రవణేంద్రియాలూ సరిపోవు.

ప్రస్తుత ఈ వైజ్ఞానిక యుగంలో మానవుడు ఎక్కువభాగం సంగీతాన్ని కేవలం కాలక్షేపం కోసం ఉపయోగిస్తున్నాడు. కొద్దిమంది మాత్రం మానసిక ఉల్లాసం కోసం ఆస్వాదిస్తున్నారు. అతికొద్ది మంది మాత్రమే సంగీతాన్ని ఆరోప్రాణంగా చూసుకుని జీవిస్తున్నారు. పాశ్చాత్య సంగీతం కానివ్వండి, మరి సంప్రదాయ సంగీతం కానివ్వండి, ఏదైనా దానికి తగ్గ విలువలు ఇవ్వాలి.

ఇది ఈవిధంగా ఉంటే 'తివిరి ఇనుమున తైలంబు తీయవచ్చు' [అంటే ఎందుకూ పనికిరాని ఇసుక నుండి కూడా నూనెను తీయవచ్చు] అన్న సామెతకు అనుగుణంగా నేటి వైద్య శాస్త్రవేత్తలు ఎన్నో ప్రయోగాలు చేసి సంగీతాన్ని వ్యాధుల నివారణకు కూడా ఉపయోగిస్తున్నారు. దీని కోసం ఎన్నో ప్రయోగాలు చేశారు, చేస్తున్నారు కూడా.

మన భారతదేశ సంగీతకారులలో ఒకరైన శ్రీ మంగళంపల్లి బాలమురళీకృష్ణ గారు ఇటీవల ఈ మ్యూజిక్ థెరపీ మీద ఓ మంచి గ్రంథాన్ని కూడా రాశారు. అసలు సంగీతం అన్నది రోగ నివారిణిగా కూడా ఉపయోగపడుతుందని వేలకొలది సంవత్సరాల క్రితమే కనుగొన్నారు. ఆ కాలంలో గ్రీకు శాస్త్రవేత్తలు సంగీతాన్ని ఉపయోగించి మానవులను ఏవిధంగా స్వస్థత పరచవచ్చునో పరిశోధించారు. ఎన్నో సత్ఫలితాలను సాధించారు కూడా. అంతేకాదు, ఈ పరిశోధకులు 'సంగీత వైద్య విధానం'లో మరో ముందడుగు వేశారు. అదేమిటంటే, సంగీతం విన్న తర్వాత మానవుని మెదడు ఏ విధంగా స్పందిస్తుందో గుర్తించారు. ఆ స్పందనలను రికార్డు చేయడానికి ప్రయత్నించారు. సఫలీకృతమయ్యారు కూడా.

ఆ స్పందనలు మూడు రకాలుగా ఉంటాయని గుర్తించారు. అవి : [1] ఉద్రేకాన్ని రేకెత్తించేవి - వీటిని 'ఫ్రిజియాన్స్' ***[Phrygions]*** అని అంటారు, [2] మృదుమధురంగా ఉండేవి - వీటిని 'హైడ్రియాన్స్' ***[Hydrians]*** అని అంటారు, [3] తీవ్రమైనవి - వీటిని 'డోరిక్స్' ***[Doric]*** అని అంటారు.

ఈ విధంగా పరిశోధించి, పరిశీలించి ఏ రోగికి ఏ మోతాదులో, ఎటువంటి సంగీతం కావాలో అందించి వారికి స్వస్థత చేకూర్చేవారు.

ఈ మ్యూజిక్ థెరపీ విధానం 18వ శతాబ్దంలో పుట్టి 19వ శతాబ్దంలో ఓ రూపు దిద్దుకుంది. ఇప్పుడు అభివృద్ధి చెందిందని చెప్పవచ్చు.

నేటి కాలంలో 'న్యూరోసిస్', 'అస్తీనియా' మొదలైన వ్యాధులతో బాధపడేవారికి, తీవ్రంగా ఒత్తిడులకు లోనయ్యేవారికి, ఎక్కువగా మానసిక ఆందోళనలకు గురయ్యేవారికి ఈ మ్యూజిక్ థెరపీ విధానం ఉపయోగిస్తున్నారు. అంతేకాదు, కొన్ని ప్రాణాంతకమైన వ్యాధుల నివారణకు కూడా ఈ చక్కని సంగీతాన్ని ఉపయోగించడానికి పరిశోధనలు కొనసాగిస్తున్నారు.

నేటికాలంలో ఏ విధంగా అయితే మన వాతావరణం పారిశ్రామిక వ్యర్థ పదార్థాలతో కాలుష్యానికి గురి అవుతోందో, అదే మాదిరి నేటి సంగీతం కూడా అపశ్రుతుల మయమై కాలుష్యానికి గురవుతోంది. ఉత్తమోత్తమమైన సంగీతం కరువైపోతోంది.

సంగీతం అన్నది 'జీవకళ.' ఈ కళకు అంతం లేదు. అపారమైనది, అనంతమైన ఈ కళను అందర్నీ నిరాటంకంగా చక్కని రీతిలో ఆస్వాదించి మానవాళికి ఉపయోగపడేలా చేసుకోవాలి. అది మన బాధ్యత.

సేకరణ : దర్భా శ్రీనివాసరావు [నిడదవోలు]

---

ణ్నవుతున్నాను. కాగా అప్పటి యవ్వనపు పొంగు ఇప్పుడు నాలో లేదు.

అయినా ఆనాటి సుఖ ప్రాప్తి మాత్రం ఈనాటికీ కలుగుతోంది.

నా కిది చిత్రంగానే ఉంది.

అందుకే శృంగార మింతగా ప్రబలి ఉంది.

ఈ ఆలోచనలు అలా అలా రెక్కలు విప్పుకుంటూనే ఉన్నాయి.

సుదూర తీరాలకు భావ విహంగాలు పరుగులు తీస్తూనే ఉన్నాయి.

ఇంతలో "తాతా! తాతా!" అంటూ మీరా ప్రియ పిలిచింది.

అతి భారంగా ఈ లోకంలోకి వచ్చాను. నెమ్మదిగా కళ్లు తెరిచాను.

"ఏమ్మా! పిలిచావా?" అన్నాను అనునయంగా.

"భలేవాడివే, తాతా! పది నిముషాల నుంచి పిలుస్తున్నాను. ఏమిటో నీలో నీవే గొణుక్కుంటున్నావు. ఏమైంది నీకు?" అంటూ నొసటి మీద చెయ్యి పెట్టింది.

వసంత ఎప్పుడూ అలాగే చేసేది. నన్ను చిన్న పిల్లాడిలాగా జమ కట్టేది.

మీరాప్రియను తదేకంగా చూశాను. ప్రేమగా, లాలనగా తల నిమిరాను.

నేను అంతవరకు సరిగా గమనించలేదు కాని మీరా ప్రియ అచ్చు వసంత మాదిరే ఉంది.

నాకు ఆశ్చర్యం వేసింది.

మనుమలు శాశ్వతం కారు అని అనుకుంటాం కాని, అది నిజం కాదు. మనుమ లెప్పుడూ ఉంటారు. తరాలు మారుతాయి. అభిప్రాయాలు మారుతాయి. కాని నమ్మకాలు అవే. రూపాలు కూడా ఇంచుమించుగా అవే!

నా వసంత ఎక్కడికీ పోలేదు. ఇదిగో ఇలా మీరా ప్రియలా ఉంది - అని అనుకుంటూ ఆమె చుబుకాన్ని పైకెత్తాను.

మీరాప్రియ మురిపెంగా నన్ను చూస్తూ అంది. "ఏం తాతా! నే నింకా చిన్నపిల్ల ననుకుంటున్నావా? పెద్దదాన్నయ్యాను, తెలుసా!"

నాకు నవ్వొచ్చింది.

ఇంతలో "మీరా! మీరా!" అంటూ బాబు పిలవడం వినిపించింది.

ఆ పిలుపుకే సిగ్గుతో ఎర్రగా మారిపోయింది మీరా ముఖం.

"పోమ్మా! పెద్దదానివయ్యావు కదా! బావ పిలుస్తున్నాడు" అన్నాను నేను.

"పో, తాత!" అంటూ లోపలికి వెళ్లిపోయింది మీరాప్రియ.

మీరా ప్రియ గురించి, వసంత గురించి కాసేపు ఆలోచించాను.

వసంత నాకు ఒకనాటి శృంగార రసాధి దేవత. ఇప్పుడు వసంత మాదిరే ఉన్న మీరా ప్రియ నా మనుమరాలు. అపేక్షకు, ఆకాంక్షకు చాలా తేడా ఉంది. ఇప్పు డీ మీరాప్రియ మరొకరికి శృంగార దేవత కాబోతోంది.

కాల మహిమ అంటే ఇదేనేమో!

శృంగారం అనే అంతస్సూత్రంతో స్త్రీ పురుషులను కట్టివడేసి జాతిని ఉద్ధరింపజేయడం ప్రకృతి ధర్మమేమో!

అందుకే శృంగారం అనేది ఎప్పటికప్పుడు విచ్చుకుంటున్న నవ వసంతంలాగా నిత్య నూతన పరిమళాలను వెదజల్లుతూనే ఉంటుంది.

ఎన్నో శోభనపు రాత్రులకు స్వాగతం పలుకుతూనే ఉంటుంది.

"ఇహ సంసారే బహుదుస్తారే" అని ఆది శంకరాచార్యులు అన్నారు. "దుస్తారే" బదులు "శృంగారే" అంటే ఎంత బాగుండేదో!

సంసారం మొదలు కావడానికి శృంగారమే కారణం. శృంగారం చిరకాలం నిలిచి ఉండడానికి సంసారమే కారణం.

రక్తినుంచి రక్తిలోనికే జీవితం కాని, విరక్తిలోనికి కాదు.

శృంగారం ఒక వసంతం. అందునుంచి మళ్లీ నవ వసంతమే ఆవిర్భవిస్తుంది.

ఇది సృష్టి ధర్మం!

★

---



## ధర్మం

"అయ్యా! కళ్లు లేని కబోదినండయ్యా! ఒక రూపాయి ధర్మం చేయండి!" రోడ్డు పక్కన బిచ్చగాడు అరుస్తున్నాడు.

"ఒక కన్ను బాగానే కనిపిస్తున్నట్లుంది కదయ్యా!" అన్నాడో కొంటె కోణంగి.

"అయితే అర్ధరూపాయివ్వండి బాబయ్యా!"

చెన్నాప్రగడ [విజయవాడ]